తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

మే-2023

వెల: ₹20




ప్రత్యేక సంచిక

వాడినా వాడని నవ్వుల పువ్వులు...
హాస్యానందం లో లాస్ట్ ఇయర్ లాఫులు!




BANK LOAN AVAILABLE

KNR PROPERTIES

BUY / SELL / LEASE

890, Hitech City,
Hyderabad- 500 081

Contact:
80000 45500

# KNR PROPERTIES

**BUY / SELL / LEASE**




Contact:

**80000 45500**

**Address**

890, Hitech City,
Hyderabad- 500 081, Telangana
email: knrproperties54@gmail.com

- కమర్షియల్ బిల్డింగ్స్
- అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్
- ఇండిపెండెంట్ హౌసెస్
- ప్లాట్స్ & ల్యాండ్స్
- విల్లాస్
- ఆఫీస్ స్పేస్

**BANK LOAN AVAILABLE**



తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

మే-2023 ✦ 21వ సంవత్సరం ✦ 228 వ సంచిక

జీ'వనం'లో నవ్వు
నవ వసంతం

తెలుగు
కార్టూనిస్టుల
దినోత్సవ
ప్రత్యేక సంచిక

*Publisher& Editor-*
*Ramu.P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi


*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya Surya toonS .com

సంవత్సర చందా-రూ.300/-
(పోస్టల్ చార్జీలతో)

2 సంవత్సరాల చందా-రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా- రూ.5000/-లు




ముఖచిత్రం కార్టూన్:
'పద్మశ్రీ' బాపు

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, (I.A.S.Retd)
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Creative Team*
Dr. K.Ramakrishna
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Gandhi
GopalKrishna
Sangram
Krishna
Bomman
Venkat
Dayakar

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.

గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in Every Page...Satisfaction in Every Smile




## తెలుగుకార్టూనిస్టుల దినోత్సవం-2023 సందర్భంగా నిర్వహించిన కార్టూన్ పోటీల్లో బహుమతి పొందిన కార్టూనిస్టులు

**తలిశెట్టి రామారావు అవార్డు**


శర్మ
మొదటి బహుమతి


కృష్ణ
రెండవ బహుమతి


డి.శంకర్
మూడవ బహుమతి

**శేఖర్ అవార్డు**



సాయికృష్ణ

**బాపురమణపురస్కారం**



వడ్డేపల్లి వెంకటేష్

**తలిశెట్టి రామారావు అవార్డుపోటీలో విశిష్ట బహుమతి పొందిన కార్టూనిస్టులు**


బాచి


గోపాలకృష్ణ


రామ్‌శేషు


ప్రసాద్ కాజ


ఆదినారాయణ



ప్రసిద్ధ


గిరి


ప్రభాకర్


రంగాచారి


ఎమ్. రాము



నాగిశెట్టి


శ్రీ


సముద్రల


ప్రణు


పుష్ప


గౌతమ్


చక్రవర్తి


సునీల్


జెఎన్నెమ్


మణి

**బహుమతులు గెలుచుకున్న కార్టూనిస్ట్ మిత్రులకు శుభాకాంక్షలు**

## హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు సన్నిహితులకు హాస్యాభివందనాలు!**

**తొలి** తెలుగు కార్టూనిస్టు శ్రీతలిశెట్టి రామారావు జన్మదినాన్ని (మే,20) పురస్కరించుకుని గత పన్నెండేళ్ళుగా మహామహుల అండదండలతో హాస్యానందం తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం దిగ్విజయంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా **డాక్టర్ రమణగారి ఆశీస్సులతో** ప్రతి సంవత్సరం కార్టూన్ పోటీలు నిర్వహిస్తున్నాం.

ఈ యేడాది మన కార్టూనిస్టులు మంచి మంచి కార్టూన్లతో ఈ పోటీలో పాల్గొన్నారు. కార్టూనిస్టు మిత్రులందరికీ కృతజ్ఞతలు.

ఈ పండగ హైదరాబాద్, రవీంద్రభారతి, కాన్ఫరెన్స్ హాల్‌లో మే, 20న జరుగుతుంది.

ఈ కార్టూనిస్టుల పండుగ వైభవంగా జరగడానికి ముఖ్య కారకులు డా౹౹కె.వి.రమణగారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

అలానే హాస్యానందం పై తమ అభిమానం చాటుకుంటూ ఈ మహోత్సవానికి వన్నె తెస్తున్న తెలంగాణరాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ శ్రీ మామిడి హరికృష్ణగారికి, శ్రీ తనికెళ్ళ భరణిగారికి, 'సత్కళాభారతి' శ్రీసత్యనారాయణగారికి, 'బాపురమణ అకాడమీ' సుబ్బరాజుగారికి, ఈ కార్యక్రమాల సమన్వయకర్త శ్రీబ్నిం గారికి... అతిథులుగా పాల్గొంటున్న శ్రీఅక్కిరాజు సుందర రామకృష్ణగారికి, శ్రీఎల్బీశ్రీరాంగారికి, శ్రీ లంక లక్ష్మీనారాయణగారికి మృత్యుంజయగారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

హాస్యానందంపై అపారమైన అభిమానం చూపిస్తున్న కార్టూనిస్టులకు, రచయితలకు రచయిత్రులకు, చందాదారులకు, జీవిత చందాదారులకు, ముఖ్యంగా **గురుతుల్యులు 'స్వాతి' సంపాదకులు శ్రీ వేమూరి బలరామ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.**

తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా హాస్యానందంలో రెగ్యులర్‌గా పాల్గొంటున్న కార్టూనిస్టుల గత యేడాది ప్రచురించిన 58 కార్టూన్లతో ప్రత్యేక సంచిక రూపొందించడం జరిగింది.

ఎప్పట్లానే మీ సహాయ సహకారాలు కోరుకుంటూ... మీ అభిరుచికి అనుగుణంగా పత్రికని రూపొందించడానికి కృషి చేస్తాను అని తెలియజేస్తూ... అందరూ హాయిగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ.....



Ramu.P

## ఈ సంచిలో ఎక్కడెక్కడ ఏమేమున్నాయి...


| | |
|---|---|
| తలిశెట్టి రామారావు కార్టూన్ పోటీ ఫలితాలు | -8 |
| శేఖర్ అవార్డు కార్టూన్ పోటీ ఫలితాలు | -10 |
| బాపురమణ కార్టూన్ పోటీ ఫలితాలు | -10 |
| స్మైల్ స్టార్స్ | -21 |


### ఈ సంచికలో స్మైల్ స్టార్స్

| | |
|---|---|
| ✦ తలిశెట్టిరామారావు | ✦ శేఖర్‌బాబు |
| ✦ బాపు | ✦ టి.ఆర్.బాబు |
| ✦ చంద్ర | ✦ హరగోపాల్ |
| ✦ గోపి | ✦ ప్రేమ్ |
| ✦ రాగతి పండరి | ✦ దాస్ |
| ✦ బాబు | ✦ దొరశ్రీ |
| ✦ రామకృష్ణ | ✦ పద్మ |
| ✦ బాలి | ✦ తోపల్లి ఆనంద్ |
| ✦ సత్యమూర్తి | ✦ డి.శంకర్ |
| ✦ జయదేవ్ | ✦ చక్రవర్తి |
| ✦ మల్లిక్ | ✦ ఆదినారాయణ |
| ✦ సరసి | ✦ వర్మ |
| ✦ శంకు | ✦ వడ్డేపల్లి వెంకటేష్ |
| ✦ ఏవీఎమ్ | ✦ శేఖర్ |
| ✦ బ్నిం | ✦ ఎమ్.ఎ.రవూఫ్ |
| ✦ బాచి | ✦ పి.పి.నాయుడు |
| ✦ నందు | ✦ భాను |
| ✦ కృష్ణ | ✦ అరుణ్ |
| ✦ గోపాల్‌కృష్ణ | ✦ సురేంద్ర |
| ✦ భగవాన్ | ✦ సునీల్ |
| ✦ దయాకర్ | ✦ డేవిడ్ |
| ✦ బొమ్మన్ | ✦ సుజాత |
| ✦ ప్రసిద్ధ | ✦ ప్రణు |
| ✦ శర్మ | ✦ శంబంగి |
| ✦ నాగిశెట్టి | ✦ శ్రీ |
| ✦ మోహన్ కుమార్ | ✦ శ్రీకర్ |
| ✦ లేపాక్షి | ✦ టి.భాస్కర్ |
| ✦ గాంధీ | ✦ డా॥పూతేటి |
| ✦ రామ్‌శేషు | ✦ నానిబాబు |

**...ఇంకా బహుమతి గ్రహీతలు**

## రీసౌండ్

**✦ వి.కె.రావు, చెన్నై**

'మనల్ని మనం నియంత్రించుకోలేనప్పుడు, ఏదైనా విషయంపై భేదాభిప్రాయాలు ఉంటే ఆ చర్చకు దూరంగా ఉండటమే శ్రేష్ఠం! ఎదుటివారి మనోభావాలను గౌరవిస్తూ మన మాటలతో వారిని బాధపెట్టకుండా ఉండే చర్చలు శ్రేయోదాయకాలు!' అన్న సంపాదకుల మాటలు నేటి తరానికి చాలా అవసరం. ఎందుకంటే పనికిరాని మాటలతో, అనవసరమైన చర్చలతో విద్వేషాలను పెంచుకుంటున్నవారికి ఇది శిరోధార్యం.

**✦ జి.కె.లావణ్య, నెల్లూరు**

ఏప్రిల్ హాస్యానందం సింప్లీ సూపర్! ముఖచిత్రం దగ్గర్నుంచి పత్రిక వినూత్నంగా రూపొందింది. 'బంగార్తల్లి పురస్కార ప్రదానోత్సవం' వివరాలు చాలా చక్కగా ప్రెజెంట్ చేశారు. ఈ సంచికలో కార్టూన్లు అన్నీ బావున్నాయి. గుండు సుదర్శన్‌గారి సమాధానాలు చిలిపిగా ఉంటూనే ఆలోచింపజేసాయి కొన్ని. ఇక కొత్తగా మొదలెట్టిన 'తెలుగా మజాకా' శీర్షికలో మనం తరచుగా మాట్లాడే పొరపాటులు చాలా చక్కగా వివరిస్తున్న రామకృష్ణగారికి అభినందనలు. 'హాయ్ సానందం'గా లో అనవసరమైన వాదనలు పెట్టుకుని అయినవాళ్ళకి దూరం కావద్దు! అన్న ఎడిటర్‌గారి మాటలు బావున్నాయి.

**✦ వి.శంకర్, విజయవాడ**

హాస్యానందం ఏప్రిల్ సంచికలో ప్రచురించిన కథలు అన్నీ నవ్వించడంలో సఫలీకృతమయ్యాయనే చెప్పొచ్చు! ఈ సంచికలోనే తర్కారావు కథలు 50వ మైలురాయి దాటడం గ్రేట్! ఒక మాస పత్రికలో 50 నెలలు ఒక శీర్షిక నిర్వహించడం మామూలు విషయం కాదు. రచయితకి అభినందనలు. చివరిపేజీలో ప్రచురించిన 'రాజకీయ వ్యంగ్య చిత్రాలు' నేటి రాజకీయాలకు దర్పణాలు!

**✦ ఆర్.కుమార్ రాజా, హైదరాబాద్**

ఏప్రిల్ హాస్యానందం బాగుంది. కార్టూన్లు కథలు బావున్నాయి. గుండు సుదర్శన్‌గారి సమాధానాలు సరదాగా ఉండి నవ్విస్తున్నాయి. గాంధీ మనోహర్‌గారి 'నవ్వులాట' పెదాలపై నవ్వుని నాట్యం చేయిస్తున్నాయి.ముఖ్యంగా మల్లాదిగారి కార్టూన్ స్ట్రిప్ 'చేపా చేపా నవ్వించమ్మ' నవ్వించడంలో బాగుంది. సంపూర్ణ హాస్య పత్రిక ట్యాగ్‌లైన్‌కి నూరుశాతం న్యాయం చేస్తున్న హాస్యానందం టీంకి అభినందనలు.

**✦ వల్లూరి శివప్రియ,రాజమండ్రి**

హాస్యానందం ఆరోగ్యకరమై హాస్యానికి చిరునామా! ఇన్ని పోటీలు మరే ఇతర పత్రికల్లో ఉండటం లేదన్నది నిజం!హాస్యానందం పట్ల తమ అభిమానం ఇలా చాటుకుంటున్న అందరికీ మా అభినందనలు. ప్రతినెలా ఇన్ని కార్టూన్లు ప్రచురిస్తున్న పత్రిక కూడా ఒక్క హాస్యానందమే! మున్ముందు కూడా ఇదే ఆదర్శంతో వెలువడాలని ఆశిస్తూ... మా పత్రిక అని గర్వంగా చెప్పుకుంటున్నాం!

# తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ గీతం!

రచన: **కళారత్న శ్రీ బ్నిం**

**సాకీ:**

ఓ తెలుగు కార్టూనిస్టులారా...
కామెడీ కామ్రేడ్‌లార...
మండే ఎండల మే మాసంలో
నేడే మీడే ట్వంటీరా!

**నినాదం:**

**హేపీ తెలుగు కార్టూనిస్టుల డే...**
**లాఫీ మెమరబుల్ మే ట్వంటీ డే!**

**పల్లవి:**

నవ్వేద్దాం...నవ్విద్దాం...
హాస్యానందాలందిద్దాం!
నవ్విస్తూనే నడిపిద్దాం...
నవ్వుల పువ్వులు పండిద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**

**చరణం1:**

కస్సూ బుస్సూ ఆడేవారిని...
తాడువు నీవని నవ్విద్దాం!
ఓర్వగాలేక కుళ్ళేవాళ్ళని...
ఇంకా నవ్వి ఏడ్పించేద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**

**చరణం2:**

తికమక పెట్టే తిక్కలగాళ్ళని...
మకతిక చేసి పకపకమందాం!
కలహములెట్టి మురిసేవాళ్ళని...
కిలకిల నవ్వీ ఏడ్పించేద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**

**చరణం3:**

ఓట్లు అమ్మేసి పాట్లను పొందే...
ఏడ్చేవాళ్ళను చూసి నవ్వుదాం!
సీరియల్ చూసి ఏడ్చేవాళ్ళని...
ఫోటోలు తీసి నవ్వించేద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**

**చరణం4:**

పెళ్ళాంతోనా పరాచకాలని...
చెళ్ళున కార్టూన్లేసేద్దాం!
ఒక వేలు చూపి నవ్వేవాళ్ళని...
గురివింద నీవని గుర్తు చేసేద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**



చిత్రకారులు: శ్రీబాబు



### డా॥ కె.వి.రమణాచారిగారి ఆశీస్సులతో...

### హాస్యానందం నిర్వహించిన

# కార్టూన్ పోటీ ఫలితాలు





**తె**లుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా డా॥కె.వి.రమణగారి ఆశీస్సులతో... హాస్యానందం, బాపూరమణ అకాడమీ నిర్వహించిన కార్టూన్‌పోటీల బహుమతుల ఎంపిక ప్రక్రియలో– ప్రముఖ కార్టూనిస్ట్ **శ్రీ సరసి,** యువకళావాహిని అధ్యక్షులు **శ్రీ లంక లక్ష్మీనారాయణ,** బాపురమణ అకాడమీ **శ్రీ సుబ్బరాజు** న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.


ఈ పోటీలకు సుమారు 400 కార్టూన్లు వచ్చాయి. ఈ కార్యక్రమాన్ని కళారత్న శ్రీ బ్నింగారు సమన్వయించారు. ఈ పోటీల్లో గెలుపొందిన కార్టూనిస్టులకు **12వ తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం,** మే, 20న, హైదరాబాద్, రవీంద్రభారతి కాన్ఫరెన్స్‌హాల్‌లో బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది.

ఈ పోటీలను విజయవంతం చేసిన కార్టూనిస్ట్ మిత్రులకు ధన్యవాదాలు. బహుమతులు గెలుచుకున్న కార్టూనిస్ట్ మిత్రులకు అభినందనలు.

**–ఎడిటర్**




2nd Prize ₹ 6,000
కలిశెట్టి రామారావు అవార్డు
అన్నదానాన్కి లక్ష విరాళం ఇవ్వటానికెళ్తుంటే ఏంటి నీగోల.. పైకెళ్ళు..
పిల్లాడికి ఆకలిగా ఉంది, పద్రూపాయలు ధర్మం సేయండి బాబూ..
టెంపుల్
Krishna


3rd Prize ₹ 4,000
కలిశెట్టి రామారావు అవార్డు
Sugarcane Juice Ce
?!
బయ్యా...ఒకటి షుగర్... ఒకటి వితౌట్ షుగర్...
SUGARCANE JUICE
టి. శంకర్





బాపురమణ అకాడమీ
సౌజన్యంతో


Bapu
Ramana
Award
₹ 8,000


జాగృతి
జూన్,13-2022
ప్రచురించబడిన
కార్టూన్





SPecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
మా ఇంట్లో ఎవరూ పోలేదయ్యా!! వేడి వేడిగా 'కుండ' బిర్యానీ తీసుకెళుతున్నాను!!
కుండ బిర్యానీ


ఋ ౠ ఌ ౡ
ఞ ఙ ణ శ
ష స ళ క్ష ఱ
పై అక్షరాలను స్పష్టంగా చక్కగా ఉచ్చరించిన వారికే ఈ జాబు
SPecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
తెలుగు ఉపాధ్యాయుల జాబుకు ఇంటర్వ్యూ



SP ecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డ్
ప్రాంక్ వీడియో కాదు...
చంపేస్తున్నారు కాపాడండి..!!!
ప్రాంక్ వీడియోలతో,ఏది నిజమో,ఏది అబద్ధమో...
తెలియని పరిస్థితులలో ప్రజలు



SP ecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డ్
రిటైరైనా నాకు కాలక్షేపం
బాగానే అవుతుంది సుబ్బారావ్.
మధ్యమధ్య మెడ
పట్టేస్తుందంతే!!


SP ecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగో లేదా తల్లీ- సాయింత్రం వరకు ఇక్కడ కూర్చో. మంచి గుడ్డలు కొనుకోవచ్చు



SP ecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
నాన్నోయ్! ఇంట్లో కూర్చున్నా కాకులు వచ్చింది తెలిసేట్లు ఏర్పాటు చేసా కదా! కిందికి రా!
ప్రసిద్ధ



SPecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డ్
సెల్ ఫోన్ చూపించలేదని ఉదయం నుంచి పాలు తాగలేదొదినా !
-గిరి.



SPecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డ్
కవలల్ని చేసుకున్నాం కదా పిన్నీ.... వీళ్ళు బయట్నుంచి రాగానే ఇలా 'క్యూ ఆర్ కోడ్' స్కానర్‌తో గుర్తుపట్టి లోపలకు తీసుకెళ్తాం !
ప్రభాకర్



SPecial Prize ₹ 1,000
కలిశెట్టి రామారావు అవార్డు
రేపు ఎగ్జాం పెట్టుకుని ఆడుకుంటున్నారేంట్రా...
పేపర్ లీకవుతుందేమోనని చూస్తున్నాం డాడీ..
~రంగాచారి



పోలీస్ స్టేషన్
వీడికి "ముసుగు" అక్కర్లేదేమో..
SPecial Prize ₹ 1,000
కలిశెట్టి రామారావు అవార్డు
- M.రాము



SPecial Prize
₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డ్
3
1
2
9
2



SPecial Prize
₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డ్
ఇది దొంగలు కట్టుకున్న అపార్ట్మెంట్ సర్... లిఫ్ట్ ఉండదు. పైకెక్కడానికి ఈ తాళ్ళను ఉపయోగిస్తారు.


SPecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
సూర్యుని చుట్టూ గ్రహాలు తిరుగుతాయి.. అది మనకు తెలిసిందే.!
మరి.. ఇప్పుడు భూమి చుట్టూ తిరుగుతున్న.. వీటినేమంటారు? ఇంకేమంటాం పాపి గ్రహాలంటాం.!
బర్డ్ ఫ్లూ
స్వైన్ ఫ్లూ
డెంగ్యూ
చికున్ గున్యా
కోవిడ్
ఒమైక్రాన్
ప్రపంచాన్ని మళ్లీ వణికిస్తున్న ఒమిక్రాన్..
సముద్రాల



SPecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
మీ అమ్మను వృద్ధాశ్రమంలో చేర్పించినట్టు చెబితే మనల్ని అందరూ ఆడిపోసుకుంటారు అందుకే చనిపోయిందని చెబుదాం!
ప్రణు



SPecial Prize
₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
Police Station
POLICE STATION
BUS STOP
?!
pushpa


SPecial Prize
₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
కింకరా! నాకవతల అర్జంటు పనొకటుంది - జీపీయెస్ లైవ్ లొకేషను పెట్టి వెళ్ళిపో - పనయ్యాక నే వస్తా - సరేనా!?


SPecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
కుడి చెయ్యి .. మొహానికి అడ్డం వస్తోంది..
కాస్త ఎడమ చేత్తో పెట్టించండి ..
పంతులు గారూ ..
చక్రవర్తి



SPecial Prize ₹ 1,000
తలిశెట్టి రామారావు అవార్డు
ఈ ఏరియాకి కొత్తా? ఈ రెండు మెట్లకి ఆన్‌లైన్‌లో స్లాట్
బుక్ చేసుకున్నాను! ...



మొత్తానికి డాక్టర్ గారు ప్రొఫెసర్ల చేత
కూడా ఏబిసీడీలు చదివించేస్తున్నారు
SP ecial Prize ₹ 1,000
తలిసెట్టి రామారావు అవార్డు
X
T Y
U M V
H O A X
EYE SPECIALIST


SP ecial Prize ₹ 1,000
తలిసెట్టి రామారావు అవార్డు
మా కోడలు అలిగి వెళ్ళిపోయింది. ఆమె లాగ కష్టపడి పనిచేస్తూ అత్తగారితో మాటలు పడే రోబో ఒకటి చూపించండి.
Mani

# హాస్యానందం స్మైల్ స్టార్స్
















మళ్ళీ ఇతనెవరు?!
నిన్న నీతో వచ్చిన
రాజు నచ్చాడని చెబ్తిగా!
CHANDRA






మీకు కంటిజబ్బుందని నేననుకోవడం లేదండీ
ప్రతీది రాజకీయ కోణంలో
చూడకుండా వుంటే ఆకాశంలో
ఒక్కడే చంద్రుడు కనిపిస్తాడు






నువ్వేం కంగారు పడకు పిన్నీ.... నన్నే కాదు నా తరుపు వాళ్ళందరినీ కూడా ఆయన ప్రేమగా చూస్తారు!
రాగతి పండరి




ఆఁ! వస్తున్నా!
ఆ






శ్రీ బాలి గారు ఏప్రిల్4,2023 న స్వర్గస్తులయ్యారు. ఎన్నో గొప్ప గొప్ప కార్టూన్లు, చిత్రాలు గీసారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని హాస్యానందం కోరుకుంటోంది.







ఓహ్! ఈవిడేనా నీ భార్య?!... ఔను...ఈవిడ...పాపం...నువ్వు చెప్పినట్లు 'గయ్యాళిగంపలా, భయంకరమైన మనిషిలా కనిపించడం లేదే?!!!





నీ కాలు విరిగిందని తెలుసోయ్...
అందుకే చక్రాల కుర్చీ తెచ్చాం! బయల్దేరు!!
Jayadev






ఆ చందమామ చూశావా ప్రియా!... పూర్తిగా తినేసి కాస్త మిగిల్చిన అప్పడం ముక్కలా ఎలా ఉందో!!....





సుష్మా! మీ అత్తగారు పురుగులు పట్టిన పప్పు ఎండ బెడుతోంది- కొద్ది రోజులు మీరు భోజనానికి రాకపోవడం బెటరు!!



ఎప్పుడు చూసినా
నువ్వు షాపింగుల్లోనూ,
మీవారు ఆఫీసులోనూ
వుంటారెందుకూ?
ఆయన 'కూడు' కోసం
నేను 'గుడ్డ' కోసం ఇలా
ఎల్లప్పుడూ పాటుపడు
తుంటాంలే!
శంకు


: ప్రకటన :
మీ వస్తువులు దొంగతనం జరిగితే...
మీరు డైరెక్ట్‌గా పోలీస్ స్టేషన్‌కి వెళ్ళరాదు.
'మీసేవ'లో రు150.00లు చలానా కట్టాలి.
సదరు పోలీస్ స్టేషన్ వారు మీ కంప్లయింట్
చూసి దర్యాప్తు చేస్తారు..
AVM



పెళ్లైన కొత్తలో పళ్లేము గానీ చలిమిలా
ఇలా అన్నం లాడ్చి తగలేత్తే
పెనిమిటి ఊరుకోడు
జాగ్రత్త తల్లే —
వంట బాగా నేర్చుకో —



సారీ!! ఆటల్లో ప్రతిదీ
స్పోర్టివ్‌గా తీసుకోవాలండీ!!


మనవడ్ని ఆడించాలని కలలు గన్నారట..
అమెరికా నుండి ఫోటో పంపిస్తే
దానిని ఆడిస్తున్నారు!
నందు


'డి' విటమిన్ కోసం రోజూ 'సన్' ముందు
నుంచోమన్నడ్రా డాట్రూ..!!
Krishna






హమ్మయ్య.. మా అత్తగారొచ్చేసారు..
ఇక నాకు రెస్టే రెస్టు..!!
భగవాన్...



నాకు విడాకులు ఇప్పించారు సరే...
నేను మరో పెళ్లి చేసుకునేంత వరకు ఈవిడనే
ఆపద్ధర్మ భార్యలా ఉంచండి యువరానర్!
DAYAKAR



డాక్టరుగారు రోజుకొకటి కాల్చమంటే ఇలాగా??



"మీరు చనిపోయేటప్పుడు 5½ అడుగుల జాగా చాలు" అని నిన్న బోధించాను.. కానీ భక్తుల అభ్యర్థన వల్ల 5.8 అడుగులకు పెంచుతున్నాను..
ప్రవచనాలు
TV
FEET
6
5
4
3
2
1
FEET
1 2 3 4 5 6
ప్రసిద్ధ


మీ కారిక్కడ పార్క్ చేసి పోకండి సారో!
ఇది నాదనుకుని.. నాకొచ్చే సంక్షేమ పథకాలు ఆపేస్తారు!
SARMA



ఏమాటంటే ఎవరి మనోభావాలు దెబ్బతింటాయోనని,
ఆయన అసలు మాట్లాడడమే మానేసారు..అరుణా!..
naagisetty



కోహ్లీ కొట్టిన బాల్ అదృష్టం కొద్దీ మా
కిటికీకి తగిలింది!!..
జ్ఞాపకార్థం అలాగే
ఇట్టే ఉంచేసాం!!..
MOHAN KUMAR



నీ కూతురికి తెలీకుండా మెళ్ళో చైన్ కొట్టేశా.. ఇకనైనా నన్ను నీ
అల్లుణ్ని చేసుకుంటావా మామా?!



మీకు కూసింతైనా కామన్ సెన్స్ వుందా?
మా ఆవిడ నా పక్కన వుండగా నన్ను
భార్యా బాధితుల సంఘంలో చేరమని
అడిగితే 'సరే' అని ఎలా అనగలన్రా?
గాంధీ





"డౌన్ టూ ఎర్త్" అని చెప్పానే.. వాడే.. వీడు..!!!





మాకు ఇళ్లే లేవండ్రి.. జెండాలు ఎక్కడ ఎగరెయ్యాలి బాబాయ్లూ
75 సం॥ల్లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్



పుట్టింటికి వెళ్తే వెళ్ళావ్...సడన్ గా వచ్చి
నీ కాపురంలో నిప్పులు పోసుకోకు...
T.R.బాబు



...వేరే కాపురం పెడదామంటే కుదర్దంటాడు
జీతం తెచ్చి నాకే ఇవ్వండీ అంటే ఇవ్వాలేనంటాడు
ఇన్ని అభిప్రాయ భేదాలున్న వాడితో ఎలాగే
కాపురం చేసేది.. అందుకే విడాకులు
తీసుకుందామనుకుంటున్నా...
..హరగోపాల్...





బాబ్బాబు!! వాటిని కూడా పట్టుకు పో!!
ఇంటికున్న శని పోతుంది!!
ప్రేమ్...




మీ పోస్టులకి లైకులు రావడంలేదని
పడే బెంగకు మందులేవీ లేవమ్మా!
Dr.Das
MD.
దాస్



అంతా 'నిజమే' చెప్తాను!!
అదిగో మళ్లీ 'అబద్ధం' చెప్తున్నాడు మి లార్డ్!!


'స్వర్గప్రాప్తి' కలిగించండి... స్వామీ!
లొకేషన్ షేర్ చేస్తా... రా... భక్తా!!
పద్మ





ఎన్ని సార్లు అడిగినా 'నిజం నిప్పులాంటిది ముట్టుకుంటే కాలుతుంది అంటాడే కానీ, ఆ నిజం ఏమిటో చెప్పట్లేదు యువర్ ఆనర్!






మీరేగా అన్నది... ఉన్నదాంతో తృప్తిపడాలి లేనిదాని గురించి అత్యాస పనికిరాదని... మళ్లీ తిడతారెందుకు ?
Marks
10/100






ప్రొద్దున చీకట్లో కుక్కలు వెంటపడ్డప్పుడు
నా పంచె కాస్తా జారిపోయింది.. అంతే తప్ప
ఆ చెడ్డీ గ్యాంగ్ కి నాకూ ఏ సంబంధం లేదంటే
వినరేం సార్ ??
చక్రవర్తి





ఈయనేంటి నిండు నూరేళ్ళు
అంటాడు. మనది ఐదేళ్ళ
కాంట్రాక్టు పెళ్ళి కదా—



మనకు ఇకపై ఫుడ్ దొరకదనుకున్నాను
వాహనాలు కొత్తవయినా మనుషులు పాతవాళ్ళే కదా..
నగరపాలక సంస్థ
SWEETS
PIZZA
చెత్త తరలింపుకు కొత్త వాహనాలు
వర్మ
VIZAG



అంట్లు తోమే పనుందని.. అర్జంటుగా రమ్మని మా ఆవిడ లెటరు పంపింది!
వడ్డేపల్లి వెంకటేశ్



అబ్బాయి మేడలు కడ్తాడంటే... పెద్ద బిల్డర్
అనుకున్నాం! తర్వాత తెల్సింది... కట్టేది
గాలిలో మేడలని......!



హీరోయిన్లు చేసే ఎక్సర్‌సైజ్
ఆన్‌లైన్‌లో చూసి... నువ్వు
ఎందుకు చేశావ్...బ్రో?!
M.A.రవూఫ్



అదేదో...
సోషల్ మీడియా వచ్చాక,
నన్నెవరూ పట్టించుకోవడం లేదు తల్లీ!
అందుకే, నాదిగులు.
పి.పి.నాయుడు..


మాటలతో కోటలు కట్టి
మీ ఫ్రెండ్ కోట్లు సంపాదించాడా..?
యింతకీ... ఏవ్యాపారం...?!
రియల్ ఎస్టేట్
భాను



ఆస్ట్రేలియా
అమెరికా
ప్చ్! తెలివితేటలున్న
మనుషులకే తప్పలేదు!
మనమెంత! మనంకూడా
ఏదైనా వృద్ధాశ్రమం
చూసుకుందాం ...... ప...
(ARUN)


శాంతి, శాంతి అని నన్ను పంపిస్తే ఎలా
నాది ప్రాణమే కదా!
Surendra



చూడు పెద్దాయనా! నీకు ఫోర్ వీలర్
ఉండడం వలన తెల్లరేషన్ కార్డు తీసేసాం...



మీ పిచ్చిగానీ...శుభమాని దేవుడు ప్రత్యక్షమైతే ఏదైనా కలిసొచ్చే కోరిక్కోరాలి గానీ సెల్ఫీ అడుగుతార్లండీ?!..






పవరు పెరగడం కాదండీ..
అద్దాలు అప్పుడప్పుడు తుడవాలి!
కళ్ల జోళ్ల షాపు
సుజాత..






నాక్కాదు సార్.. కళ్ళు బాగాలేనిది నా భార్యకు!..తను ఇక్కడికి వస్తే టీవీ సీరియల్స్ మిస్ అవుతుందని.. తను రాలేనంది.
KMN
OPD
CLA
డా.. నయనానందం
ఆప్తమాలజిస్ట్



అయ్యో! నీ తోకకి ఏమయింది.
యాక్సిడెంటా?!
నో నో! బై బర్త్ అలాగుంది.
Sambangi


PROJECT XYZ
శంకుస్థాపన
తమ పేర్లు లేకపోతే చంపేస్తామని లోకల్ లీడర్లు బెదిరించార్సార్. సగం బడ్జెట్ ఈ శంకుస్థాపన ఫలకానికే ఖర్చయిపోయింది.


ఒసేయ్! మొగుడిని దేవునిలా ఆరాధించాలనే
నీ ఆలోచన బాగుంది కానీ ఇలా పూజలు చేస్తే
చూసేవాళ్ళు నేను పోయాననుకుంటారే!!!
22 Feb


అమ్మగారు! బిక్షానికి రాలేదు. మొన్న
నావద్ద మీ ఆయన మందు కోసం ఐదు
వందల అప్పు తీసుకొన్నాడు వాటికోసం
వచ్చా!
!?!


మంచి ఉస్తాదే!
ఎవరో ఇంట గెలిచి
రచ్చ గెలవ మన్నారట!
Dr. Putheti


అమ్మాయీ! డాక్టరు నిన్ను బరువు తగ్గ
చెయ్యమన్నాడు సరే, కాని ఫోను తో-
బాటు అల్లుడు గార్ని ఇలా తిప్పడం-
బాగుండదేమోనే...

## సృష్టిలో నవ్వే లక్షణం ఒక్క మనిషికే ఉంది !

## విచారించడానికి సవాలక్ష కారణాలు!

## ఆ సవాలక్ష కారణాలని మరుగున పడేయడానికే

# హాస్యానందం

## చందాదారులుగా చేరండి...

## నవ్వే లక్షణాన్ని మీ స్వంతం చేసుకోండి!

| సంవత్సర చందా- రూ 300/-లు | రెండేళ్ళ చందా- రూ 500/-లు |
|---|---|

**జీవితచందా- రూ 5000/-**

**ఇంటిల్లీ పాదినీ నవ్వించే పని పెట్టుకున్న ఏకైక తెలుగు మాస పత్రిక**





**జీవిత చందాదారులకు ఆఫర్లు:**

- ✦ వీరికి పత్రిక ప్రతినెలా రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది.
- ✦ సంవత్సరంలో ఒక నెల వీరి కోరిక మేరకు 'శుభాకాంక్షలు' ప్రకటన ప్రచురిస్తాం!

మరిన్ని వివరాలకు
9 8 4 9 6 3 0 6 3 7 నెంబరకు
సంప్రదించండి!

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P




చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

Hasyanandam May-2023. RNI No. APTEL 08387/01/1/2003-TC

# ఆహ్వానము

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో

## సత్కళాభారతి, హాస్యానందం సంయుక్తంగా నిర్వహిస్తున్న

# 2023 తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ సభ


**మే-20, 2023, శనివారం, సాయంకాలం 6గంటలకు**
**రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్**


మీతో పాటు ముఖ్య అతిథులు


**డా॥ కె.వి.రమణ**
తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు


**శ్రీ మామిడి హరికృష్ణ**
డైరెక్టర్, తెలంగాణ సాంస్కృతిక శాఖ


**డా॥ అక్కిరాజు సుందర రామకృష్ణ**
ప్రముఖ సాహితీవేత్త, వక్త


**శ్రీ తనికెళ్ళ భరణి**
ప్రఖ్యాత నటులు, రచయిత


**శ్రీ ఎల్బీశ్రీరామ్**
ప్రఖ్యాత నటులు, రచయిత


**శ్రీ లంక లక్ష్మీనారాయణ**
అధ్యక్షులు, యువకళా వాహిని


**శ్రీ మృత్యుంజయ**
ప్రముఖ కార్టూనిస్టు


**శ్రీ వి.సుబ్బరాజు**
బాపురమణ అకాడమీ

డా॥ కె.వి.రమణగారి ఆశీస్సులతో హాస్యానందం నిర్వహించిన **కార్టూన్ పోటీల బహుమతి ప్రదానోత్సవం**

**జయదేవ్‌రాజలక్ష్మీ కార్టూన్ అకాడమీ**
సమర్పిస్తున్న
**ప్రముఖ కార్టూనిస్టు శ్రీగోపాలకృష్ణ**
**కార్టూన్ పుస్తకం ఆవిష్కరణ**


జి. సత్యనారాయణ
సత్కళాభారతి


జ్ఞిం
సమన్వయకర్త


రాము.పి
హాస్యానందం

**నవ్వడం ఇష్టపడే అందరూ రావచ్చండోయ్!**